




# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 7 సంచిక : 205

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శనివారం 23 డిసెంబరు 2023


## కోవిడ్ కొత్త వేరియంట్‌పై సీఎం వైయస్.జగన్ సమీక్ష



**తాడేపల్లి,కలంకౌంటర్ :** వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సీఎస్ ఎం టి కృష్ణబాబు, సెకండరీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహం, ఇతర ఉన్నతాధికారులు హాజరు.

## 24న కలెక్టర్లతో సీఎం రేవంత్‌రెడ్డి కీలక సమావేశం



**హైదరాబాద్,కలంకౌంటర్ :** రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈనెల 24న కీలక సమావేశం నిర్వహించనున్నారు. భూ రికార్డులతో ముడిపడిన సమస్యలు, కౌలు రైతుల గుర్తింపు, కొత్త రేషన్ కార్డుల జారీ, మహాలక్ష్మి తదితర పథకాల అమలు ఇతర అంశాలపై కలెక్టర్లతో సీఎం చర్చించే అవకాశముంది. అన్ని జిల్లాల కలెక్టర్లతో గురువారమే సీఎం సమీక్ష నిర్వహించాల్సి ఉన్నప్పటికీ శాసనసభ సమావేశాల వల్ల వాయిదా పడింది. అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై తగిన సమాచారం సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా జిల్లా స్థాయిలో కలెక్టర్లు, అధికారులు ప్రజా వాణిని ఏయే వారాల్లో నిర్వహించాలనే దానిపై కలెక్టర్ల సదస్సులో నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా గృహలక్ష్మి పథకాన్ని వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు ఉండి ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ పేరుతో రూ.5లక్షల ఆర్థికసాయం చేసే కార్యక్రమాన్ని త్వరలోనే ప్రారంభించాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇళ్ల స్థలాల గుర్తింపు, ఇళ్ల నిర్మాణానికి అవసరమైన నిధుల పంపిణీ కోసం మార్గదర్శకాల ఖరారుపై నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.

## జగన్ ది నిజమైన ప్రజా ప్రభుత్వం : ఎంపీ విజయసాయి రెడ్డి

- జాతీయ ప్రాముఖ్యత పొందిన భోగాపురం ఎయిర్ పోర్ట్
- చంద్రబాబు హామీలిస్తే రాష్ట్రం శ్రీలంక కాదా?



**విజయవాడ,కలంకౌంటర్ :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిజమైన ప్రజా ప్రభుత్వం అని వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3000 లకు పెంచుతూ మేనిఫెస్టోలో ఇచ్చిన మరో హామీని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నెరవేర్చారని రాజ్యసభ సభ్యులు, వైసీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా శుక్రవారం పలు అంశాలపై తనదైన శైలిలో స్పందించారు. వృద్ధులు, వితంతువులు, వస్త్రకారులు, కల్లుగీత కార్మికులు, చర్మకారులు, మత్స్యకారులు, ఇతర లబ్దిదారులు, రాష్ట్ర వ్యాప్తంగా 62 లక్షల మంది లబ్దిదారుల కళ్లల్లో ఆనందం నింపారని అన్నారు. జాతీయ ప్రాముఖ్యత పొందిన భోగాపురం ఎయిర్ పోర్ట్ : భోగాపురం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ లో నేషనల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ఫండ్ రూ.675 కోట్లు పెట్టుబడితో ప్రాజెక్టు జాతీయ ప్రాముఖ్యతను సంతతరించుకుందని విజయసాయి రెడ్డి అన్నారు. గతంలో అద్భుతమైన రీతిలో హైదరాబాద్ విమానాశ్రయం నిర్మాణం చేపట్టి విశ్వవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్న జీఎంఆర్ సంస్థ అదే పంథాను భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంలోనూ కొనసాగిస్తుందని గట్టిగా నమ్ముతున్నానని అన్నారు.

**చంద్రబాబు హామీలిస్తే రాష్ట్రం శ్రీలంక కాదా? :** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రం మరో శ్రీలంకగా మారిపోతుందని గగ్గోలు పెట్టిన పచ్చ మీడియాకు ఏదోలా అధికారం చేజిక్కించుకోవాలన్న దురభిప్రాయంతో ఇప్పుడు ఇస్తున్న దానికన్నా మూడింతలు ఇస్తామన్న చంద్రబాబు హామీలతో రాష్ట్రం శ్రీలంకగా మారదా? అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రశ్నకు పచ్చ ముఠా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత చంద్రబాబుది దగా ప్రభుత్వం అని రుణమాఫీ చేస్తామని, రైతులకు, డ్వాక్రా మహిళలకు దగా చేశారని, చివరకు మేనిఫెస్టో సైతం మాయం చేశారని ఈ మేరకు ప్రజలు దీన్ని గమనించాలని ముఖ్యమంత్రి కోరారని విజయసాయి రెడ్డి అన్నారు.

## గడ్డం వివేక్, వినోద్‌లను చూస్తే లవకుశలు గుర్తుకొస్తారు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,కలంకౌంటర్ :** కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) కుమారులైన వివేక్, వినోద్‌లను చూస్తే తనకు రామాయణంలో లవకుశలు గుర్తుకొస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం, గ్రాడ్యుయేషన్ డేకు రేవంత్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'ఎంత సంపాదించామన్నది కాదు. సమాజానికి ఎంత పంచామన్నది' కాకా విధానమని రేవంత్ కొనియాడారు. ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత కాకాది. దేశ నిర్మాణంలో ఆయన తన సామాజిక బాధ్యతను నిర్వర్తించారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా విద్యార్థులకు విద్యనందిస్తున్న ఘనత కాకా కుటుంబానిది. నిర్దిష్టమైన లక్ష్యాన్ని పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తే కచ్చితంగా గమ్యాన్ని చేరుకోవచ్చు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదం, నిరుద్యోగుల పోరాటం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కఠోర దీక్షతో తెలంగాణను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. డబ్బులుంటేనే రాజకీయాలు అనే ఆలోచన పక్కన పెట్టాలి. ఇందిరమ్మ ఇంట్లో నివసించే సామాన్యుడు కూడా ఎమ్మెల్యేగా గెలిచారు. ప్రజల్లోకి వెళ్లి ప్రజలకు సేవ చేస్తే ప్రజలు తప్పకుండా ఆదరిస్తారని రేవంత్ తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభలో రవికుమార్ గుప్తాకు సముచిత ప్రాధాన్యం..

- శుభాకాంక్షల వెల్లువ



మర్యాద పూర్వకంగా మాజీ రాజ్యసభ సభ్యులు టి జీ వెంకటేష్ ను కలిసిన దృశ్యం

**ఒంగోలు,కలంకౌంటర్ :** హైదరాబాద్ చింతలబస్తీలో ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో కలంకౌంటర్ దినపత్రిక అధినేత సి హెచ్ రవికుమార్ గుప్తా ని మహాసభ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ గా నియమించారు. నియామక పత్రాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ చేతులమీదుగా రవికుమార్ కు అందజేశారు. రాష్ట్రం లో కలం కౌంటర్ దినపత్రిక ద్వారా నిత్యం ఆర్యవైశ్యసమాజానికి సేవలందిస్తూ,ఆర్య వైశ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలను సమాజానికి తెలియపరుస్తూ,రెండు రాష్ట్రల ఆర్య వైశ్యులతో మంచి సంబంధాలు కొనసాగిస్తున్న రవికుమార్ గుప్తా ని పబ్లిక్ రిలేషన్ చైర్మన్ గా నియమించడం పట్ల ఇరు రాష్ట్రల్లో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ,వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రసిడెంట్ తిరివీధి ప్రకాష్ రావు, శేగు షణ్ముఖం, ఆర్గనైజింగ్ సెక్రటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు చలువాది బదరినారాయణ,బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తూనుగుంట్ల శ్రీనివాసరావు,అనంతపురం జిల్లా నాయకుడు వంకదారి వెంకటేశ్వర్లు, అనంతపురం జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి మనోజ్,కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి వెంట్రప్రగఢ వీరాంజనేయులు,కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పడుచూరి వెంకటేశ్వర్లు,చిత్తూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీపతి రామ్ నారాయణ, కలంకౌంటర్ దినపత్రిక కోఆర్డినేటర్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య టూరిజం చైర్మన్ అనుమాలిశెట్టి సుబ్బారావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం కోఆర్డినేటర్ మొదడుగు వెంకటేశ్వర్లు , జరుగుమల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోటా కిషోర్,తిరుపతి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు పెడబల్లె వికాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ప్రతిష్ఠను దెబ్బతీస్తే సహించేది లేదు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,కలంకౌంటర్ :** తొమ్మిదిన్నరేళ్ల తెలంగాణ ప్రగతి ప్రస్థానం దేశ చరిత్రలోనే ఓ సువర్ణ అధ్యాయమని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాత్రి, పగలూ తేడా లేకుండా చెమటోడ్చి తెలంగాణను నిర్మించామని, రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదన్నారు. తెలంగాణను విఫల రాష్ట్రంగా చూపే ప్రయత్నం చేస్తూ, అగ్రగామి రాష్ట్రాన్ని అవమానిస్తే ఎట్టిపరిస్థితుల్లో ఊరుకోబోమని కేటీఆర్ హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే తొమ్మిదిన్నరేళ్ల భారాస పాలనపై 'స్వేదపత్రం' పేరిట శనివారం తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నట్లు కేటీఆర్ తెలిపారు. గణాంకాలతో సహా వాస్తవ తెలంగాణ ముఖచిత్రాన్ని వివరించనున్నట్లు చెప్పారు. అప్పులు కాదు.. రాష్ట్రం సృష్టించిన సంపదను ఆవిష్కరిస్తామన్నారు.




# బి సి లకు ఆర్ధిక చేయూత అందించాలి



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** విశ్వకర్మ ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా కరోనాలో ఆర్థికంగా కుంటుపడిన బీ.సీ కులాల వారికి ఆర్థికంగా చేయూతనందించాలని జిల్లా పరిశ్రమల శాఖ ప్రమోషనల్ అధికారి మనోజ్ కి, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రహ్మణ్యం శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. అనంతరం సుబ్రమణ్యం మాట్లాడుతూ బి.సి కులాలకు చెందిన అనేకమంది చేతి వృత్తుల వారు కరోనా సమయంలో ఆర్థికంగా చితికిపోయారని ఆవేదన చెందారు. వీరిలో చాలామందికి విశ్వకర్మ ప్రధానమంత్రి యోజన పథకం ద్వారా ఆర్థిక లబ్ధి పొందవచ్చనే విషయము తెలియదన్నారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంబంధిత పథకం ద్వారా లబ్ధి చేకూరె బి.సి కులాల వారికి తెలియజేసే విధంగా జిల్లా పరిశ్రమల శాఖ వారు తగు చర్యలు చేపట్టాలని అధికారిని కోరడం జరిగిందన్నారు. తద్వారా కరోనాలో ఆర్థికంగా కుంటుపడిన బీ.సీ కులాలకు చెందిన చేతివృత్తుల వారికి ఆర్థికంగా చేయూతనందించి, వారికి వెన్నుదన్నుగా నిలవాలని పరిశ్రమల ప్రమోషనల్ అధికారిని కోరినట్లుగా సుబ్రమణ్యం తెలియజేశారు. సంబంధిత పథకం గురించి సంక్రాంతి తర్వాత వివిధ బి.సి కుల సంఘాల తో సమావేశం నిర్వహించడం జరుగుతుందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అన్నట్లుగా శేకుబోయిన వివరించారు. కార్యక్రమంలో కోమటి శ్రీను, జన్ను గోవిందు, మురాల వెంకటేశ్వరరావు, నిక్కు రాధాకృష్ణ, చేబోయిన కోటేశ్వరరావు,యర్రా రాము, ఎం.పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

# అన్న సమారాధన ప్రారంభించిన కాగిత



**బంటుమిల్లి,కలంకౌంటర్ :** బంటుమిల్లి మండలం మనిమేశ్వరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ నాగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. పెడన నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాగిత కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు శ్రీ నాగేంద్ర స్వామి వారిని దర్శించుకుని అన్న సమారాధన కార్యక్రమాన్ని కాగిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాగిత కృష్ణ ప్రసాద్ తో పాటు మండల టిడిపి కార్యదర్శి బొర్రా కాశి యార్లగడ్డ శ్రీనివాసరావు జొన్నలగడ్డ కొండలరావు పరణం సూర్య ప్రకాశ రావు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

# గాయత్రి లో ఘనంగా రామానుజన్ జయంతి



**శ్రీకాకుళం,కలంకౌంటర్ :** 'రామనుజన్ గణితం లో ప్రతి పాదించిన సిద్ధాంతాలు, ప్రయోగాలు శాశ్వతమైనవని స్థానిక గాయత్రి కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్ మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పులఖండం శ్రీనివాసరావు అన్నారు. కళాశాల గణిత విభాగం నిర్వహించిన ఈ కార్యక్రమం లోఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ముఖ్యవక్త గా విచ్చేసిన జే. వి. ఎన్. మూర్తి రామాన్ జన్ జీవితం లో గణిత శాస్త్రం ఎలా పెనవేసుకుపోయిందో ఉదాహరణల తో వివరించారు. ఈ కార్యక్రమంలో గణిత విభాగాధిపతి డా. మార్తాండ కృష్ణ, ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ మురళి కృష్ణ, రాజ్ కుమార్, అరుణ,రేవతి, మానేజ్ మెంట్ కి చెందిన మహేష్, ఎన్.ఎస్.ఎస్ కి చెందిన మహేష్, ధన్వంతరి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల భారీ ర్యాలీ మానవహారం




**బంటుమిల్లి,కలంకౌంటర్ :** ప్రభుత్వం మొండి వైఖరిని వెడనాడి అంగన్వాడీల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి వర్కర్స్ చేస్తున్న నిర్వహిక సమ్మె బంటుమిల్లిలో శుక్రవారం 12వ రోజు చేరుకుంది. సమ్మెలో భాగంగా బంటుమిల్లి ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో సి ఐ టి యు మద్దతుతో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ బంటుమిల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి లు ఐ సి డి స్ ప్రాజెక్టు కార్యాలయం నుండి బంటుమిల్లి పట్టణ పురవీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం బంటుమిల్లి లక్ష్మీపురం సెంటర్లు మానవహారం నిర్మించారు ఈ సందర్భంగా సిఐటియు సిపిఎం నాయకులు మాజే టి శివ శ్రీనివాసరావు, గౌరిశెట్టి నాగేశ్వరరావు లంకదాసుల అజయ్ గౌస్ మరియు అంగన్వాడి నాయకులు ప్రభుత్వం మొండి వైఖరిని దుయ్యబట్టారు ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి కృత్తివెన్ను మండలాల్లోని అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టం మార్పు చేయడం దుర్మార్గం..

**● మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్**



**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వైసీపీ ప్రభుత్వం మార్చినందుకు నిరసనగా మచిలీపట్నం జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ డిప్యూటీ స్పీకర్, బూరగడ్డ వేదవ్యాస్ సందర్శించి, రిలే నిరాహార దీక్ష చేస్తున్న న్యాయవాదులకు సంఘీభావం తెలియజేసి, బూరగడ్డ వేదవ్యాస్ మీడియాతో మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ టైటిలింగ్ కొత్త చట్టం ప్రజలకు పూర్తిగా నష్టం చేకూరుస్తుంది అన్నారు. ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టాన్ని వైసీపీ ప్రభుత్వం వెంటనే రీ కాల్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వం చీకటి చట్టాన్ని రాత్రికి రాత్రి తేవడం వల్ల సివిల్ కోర్టుల యొక్క పరిధిని తగ్గిస్తూ, ప్రజల యొక్క భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వం చే నియమించిన అధికారికి అప్పగించడం వల్ల ఆ అధికారి రాజకీయ ఒత్తిళ్లకు లోనై ప్రజలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. అధికారి చే నిర్ణయించబడిన ఉత్తర్వులపై ప్రశ్నించాలంటే హైకోర్టుకు వెళ్లాలి అని నిబంధన కొత్త ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుంది అన్నారు. న్యాయస్థానాల పరిధిని తప్పించి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టం మార్చటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అన్నారు. వైసిపి ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం న్యాయవ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉంది అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం 41 ఏ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో న్యాయస్థానాల పరిధిని తగ్గించింది అన్నారు. ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 బై 23 వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోయి నందు వలన అంచలంచ లు గా న్యాయవ్యవస్థను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతూ, ప్రజలకు నష్టం చేకూరే విధంగా కొత్త చట్టాలు తేవడం దుర్మార్గం అన్నారు. ఏపీ భూహక్కుల కొత్తచట్టం మార్చే అంతవరకు న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి పూర్తి మద్దతును తెలియజేస్తూ, ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల్లోకి కూడా విస్తృతంగా తీసుకువెళ్తామని బూరగడ్డ వేదవ్యాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు, తుంగల హరిబాబు, న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి, కొట్టే రఘురాం, న్యాయవాదులు, డి పోతురాజు, పుప్పాల సూరిబాబు, అజ్మతున్నీసా బేగం, న్యాయవాదుల గుమస్తాల సంఘం ప్రధాన కార్యదర్శి, పి. వి. ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి- జనసేన పొత్తు : యార్లగడ్డ

**గన్నవరం,కలంకౌంటర్ :** రాష్ట్ర అభివృద్ధి, రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసమే టీడీపీ జనసేన పార్టీలు రానున్న ఎన్నికల్లో పొత్తులు పెట్టుకున్నాయని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. ఈ రెండు పార్టీల పొత్తు స్వప్రయోజనాల కోసం కాదని ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసమేనని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన నాలుగున్నర ఏళ్ల వైసిపి హయాంలో రాష్ట్రం పూర్తిగా వెనుకబడిపోయిందని అభివృద్ధి పరంగా, పారిశ్రామికపరంగా రాష్ట్రం అట్టడుగు స్థాయికి చేరగా, నిరుద్యోగంలో మాత్రం ప్రథమ స్థానంలో చేరిందని విమర్శించారు. ఈ దుస్థితి నుంచి రాష్ట్రాన్ని బయట పడేసేందుకే టీడీపీ జనసేన పార్టీలు పొత్తు పెట్టుకున్నాయని ఆయన తేల్చి చెప్పారు. టిడిపి జనసేన పొత్తు పెట్టుకున్న రోజే వైసీపీకి పరాజయం ఖాయం అయిపోయిందని వెంకట్రావ్ అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం టిడిపి జనసేన కూటమి అభ్యర్థులను 160 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంటు స్థానాల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. మొన్న జరిగిన యువగళం పాదయాత్ర ముగింపు సభలో ఒకే వేదికపై చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, బాలకృష్ణ, లోకేష్ ను చూసిన తర్వాత వైసీపీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు నిర్దేశించేందుకు సాగిన యువగళం పాదయాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా విశేషమైన ప్రజాదరణ లభించిందని ఆయన పేర్కొన్నారు. యువగళం నవశకం వేడుకకు రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మందికి పైగా ప్రజల హాజరయ్యారని ఈ సభను చూసిన వైసీపీ నాయకుల్లో వణుకు మొదలైందన్నారు.జగన్మోహన్ రెడ్డి తన అనుభవ రాహిత్యంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనూ అధోగతిపాలు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి ఏమాత్రం కాన రావటం లేదని, రహదారులు చిధ్రమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యార్లగడ్డ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు సీఎం కావాలని అప్పుడే రాష్ట్రానికి మేలు జరుగుతుందని భరోసా ఇచ్చారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గట్టెక్కించే సత్తా కేవలం చంద్రబాబునాయుడు కు మాత్రమే ఉందన్న ఆయన రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీ మెజార్టీతో స్థానాలు దక్కించుకుంటుందని, వైసీపీ ప్రతిపక్ష హోదా కూడా దక్కదని వెంకట్రావ్ జోస్యం చెప్పారు.

# ఏపీలో కొత్తగా "జై భారత్ పార్టీ"


**● విజయవాడ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో ఈరోజు సాయంత్రం 7.30 గంటలకు మాజీ జేడీ లక్ష్మీనారాయణ కీలక ప్రకటన**

**విజయవాడ,కలంకౌంటర్ :** ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ రాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే ఎన్నికల హడావుడి మొదలవటంతో ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయిలో కసరత్తు మొదలుపెట్టాయి. కాగా ఇప్పుడు కొత్త పార్టీలు కూడా పురుడు పోసుకుంటున్నాయి. ఇప్పటికే తెలుగు సేన పార్టీ పేరుతో ఓ కొత్త పార్టీని ప్రకటించగా ఇప్పుడు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ కూడా కొత్త పార్టీని ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇప్పటికే ప్రధాన పార్టీలుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం, జనసేనతో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కూడా బరిలో ఉన్నాయి. వీటికి తోడు మేము కూడా బరిలో దిగుతామంటూ కొత్త పార్టీలు కూడా పురుడుపోసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రముఖ సినీ నిర్మాత సత్యారెడ్డి కొత్త పార్టీని ప్రకటించారు. "తెలుగు సేన పార్టీ" పేరుతో సత్యారెడ్డి కొత్త పార్టీని స్థాపించారు. అయితే ఆయన పార్టీని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరో కొత్త పార్టీ కూడా ప్రకటనకు సిద్ధమైందన్న వార్తలు ఊపందుకున్నాయి. అయితే కొత్త పార్టీని పెడుతుంది ఎవరో కాదు సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ. "జై భారత్ పార్టీ" పేరుతో లక్ష్మీనారాయణ కొత్త పార్టీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేసినట్లు సమాచారం. విజయవాడ ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో ఈరోజు సాయంత్రం 7.30 గంటలకు పార్టీని ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. గతేడాదే పార్టీ పేరును లక్ష్మీనారాయణ ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ చేయించినట్లు సమాచారం. మరోవైపు వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపీగా లక్ష్మీనారాయణ పోటీ చేస్తానని పలు వేదికలపై బహిరంగంగానే ప్రకటించారు. తొలుత ఆయన మళ్లీ జనసేన పార్టీలో చేరి పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆయనే సొంతంగా పార్టీ పెట్టబోతున్నారన్న వార్త ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

# ఘనంగా ఫ్రెండ్స్ క్రిస్మస్ సెలబ్రేషన్ వేడుకలు!

**● కుటుంబ సమేతంగా పాల్గొన్న 1965 పూర్వ విద్యార్థులు!**

**● ముఖ్య అతిథిగా ఫాదర్ జాస్పర్ లాంబార్డ్,రెవ "ఫాదర్ స్వామి నాదం!!**




**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఆర్.సి.యం పాఠశాల పూర్వ విద్యార్థులు 1965 సంవత్సరపు బ్యాచ్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మచిలీపట్నం గురువారం స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో బొర్రా నరేష్ ఫంక్షన్ హాల్ నందు పూర్వ విద్యార్థులు అందరూ ఫ్రెండ్స్ క్రిస్మస్ సెలబ్రేషన్ పేరుతో సెమీ క్రిస్మస్ వేడుకలు స్నేహితులు, కుటుంబ సభ్యులు నడుమ ఆనందంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్సీఎం స్కూల్ రెవ "ఫాదర్ స్వామి నాదం పాల్గొన్నారు. ఈ వేడుకల్లో దైవ వర్తమానికులు రెవ "ఫాదర్ జాస్పర్ లాంబార్డ్ వర్తమానం అందించారు. క్రీస్తు బోధనలను నేటి సమాజంలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని ప్రతి ఒక్కరు దయతో క్షమాగుణంతో నడుచుకోవాలని కోరారు. పాపుల రక్షణ కై క్రీస్తు జన్మించారని, డిసెంబరు మాంసం క్రీస్తు పుట్టిన వేడుకలను సెమీ క్రిస్మస్ రూపంలో పూర్వ విద్యార్థులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. . సెమీ క్రిస్మస్ వేడుకలో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ చిన్నతననాటి తీపి అనుభవాలను ఒకరినొకరు పంచుకున్నారు. జీవితంలో ఉన్న ఎన్నో ఒడిదుడుకులను దాటుకుంటూ వచ్చిన స్నేహితులు ఈ క్రిస్మస్ వేడుకలు మంచి ఊరట నిశ్చయని అన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలను పూర్వ విద్యార్థులను ఐక్యం చేసి కార్యక్రమాన్ని నిర్వహించిన బొర్రా నటేష్ కు ఈ సందర్భంగా స్నేహితులు వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం స్కూల్ పూర్వ విద్యార్థులు కొనకళ్ళ జగన్నాథ రావు (బుల్లయ్య), బోర్ర నటేష్ బాబు, అబ్రహం, చిరంజీవి ,నామ వెంకటేశ్వరరావు, కిషన్ ,బడే సాహెబ్, నరహరిశెట్టి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ డి.ఎస్.పి రాజేంద్రనాథ్, బీరం వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మార్గశిర మాసం విశిష్టత పై ధార్మిక ప్రవచనం




**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గా మల్లేశ్వరుల సన్నిధిలో శుక్రవారం సాయంత్రం ధర్మ పదం వేదిక పై బ్రహ్మశ్రీ యనమండ్ర ఉమాకాంత్ శర్మ మార్గశిర మాసం విశిష్టత గురించి వివరిస్తూ, లక్ష్మి అమ్మ వారికి ప్రీతి పాత్రమైన ఈ మాసం లో అమ్మవారికి ఇష్టమైన గురువారం నాడు భక్తి శ్రద్ధలతో మహా లక్ష్మి స్వరూపం ను అమ్మ వారిని ఆరాధన చెస్తే లక్ష్మీ కటాక్షం కలుగు తుందని ప్రవచనం లో వివరించారు. లక్ష్మి అమ్మవారి కటాక్షం ఉన్నంత వరకే లోకం లో అన్ని సౌభాగ్యాలు సిద్ధిస్తాయని, నిరంతరం దేవీ కటాక్షం కావాలంటే అమ్మ వారి ఆజ్ఞలు అనుసరించి జీవించాలని, అలక్ష్మీ క్రియలు విడనాడాలని పేర్కొన్నారు.



తన ప్రజాజీవితంలో శాసనసభ్యుడిగా, మంత్రిగా చట్టసభల్లో వివిధ అంశాలపై చేసిన ప్రసంగాలతో "40 ఏళ్ల ప్రజాజీవితం" పేరుతో రూపొందించిన పుస్తకం ప్రతిని సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైయస్.జగన్‌కు అందజేసిన రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు.

-తాడేపల్లి,కలంకౌంటర్ :

# ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి కి ధన్యవాదాలు గోపనబోయిన నర్సయ్య



**కందుకూరు,కలంకౌంటర్ :** ఈమధ్య జరిగిన వైయస్సార్ సిపి పార్టీ అనుబంధ సంఘాల నాయకులు నియామకంలో క్రిస్టియన్ మైనారిటీ విభాగం జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించినందులకు శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి ని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపిన గోపనబోయిన నర్సయ్య. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న జగనన్న పరిపాలన మంచిని ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు సేవాభావం తో పనిచేయాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమం లో జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తూమాటి కి కృతజ్ఞతలు తెలిపిన శిద్దారెడ్డి హరిప్రసాద్



**కందుకూరు,కలంకౌంటర్ :** పట్టణ వాస్తవ్యులు శిద్దారెడ్డి హరిప్రసాద్ లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ ఆపరేషన్ నిమిత్తం రూ.10,00,000/- (పది లక్షల రూపాయలు) ను ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద LOC ద్వారా ఉమ్మడి ప్రకాశం జిల్లా శాసన మండలి సభ్యులు తూమాటి మాధవరావు సిఫార్సు చేసి మంజూరు చేయించారు. ఈ విషయమై, లబ్ధిదారుడు శిద్దారెడ్డి హరిప్రసాద్ మరియు 29 వ వార్డు ఇంఛార్జి పాశం కొండయ్య ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవత్వం చాటుకున్న డాక్టర్ బి.వి.రమణ

**● అమెరికా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి కి రూ 10,000/- ఆర్థిక సాయం.**



**కందుకూరు,కలంకౌంటర్ :** అమ్మ వెల్ఫేర్ సొసైటీ నిర్వాహకులు,యోగా ధ్యానం గురువు డాక్టర్ బి వి రమణ మానవత్వం కలిగిన వ్యక్తి అనడంలో ఎటువంటి సందేహం లేదు. సేవా కార్యక్రమాల్లో వారి దంపతులు ఎప్పుడూ ముందుంటారు. హైదరాబాదులో మియాపూర్ కాలనీ కి చెందిన రవికుమార్ వాళ్ళు కుమారుడు అమెరికాలో ఎమ్మెస్ చదువుతున్నాడు.అనుకోకుండా హొటల్ స్విమ్మింగ్ పూల్ లో జారిపడటం జరిగినది ఊపిరితిత్తుల మెదడు లోకి నీరు చేరి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అధిక మొత్తంలో వైద్య ఖర్చు అవుతుండడంతో వారు తోటి వారి సాయాన్నికోరారు. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ మానవత్వంతో పదివేల రూపాయలు ఫోన్ పే ద్వారా వారికి అందజేశారు.

## పోలీస్ ఔట్ పోస్టును తనిఖీ చేసిన డిఎస్పి మురళీధర్



**మోపిదేవి,కలంకౌంటర్ :** నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ డిఎస్పి పి.మురళీధర్ అన్నారు. శుక్రవారం ఆయన మోపిదేవి ఓపి పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ నిమిత్తం విచ్చేశారు. ఆయనకు చల్లపల్లి సిఐ సీహెచ్.నాగప్రసాద్, మోపిదేవి ఎస్ఐ వై వి వి సత్యనారాయణ స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణ, పరిసరాలు, స్టేషనులో సౌకర్యాలు పరిశీలించారు. స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్నట్లు డి.ఎస్.పి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది కానిస్టేబుళ్లు, హెూంగార్డులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మహిధరరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన యువజన విభాగం జిల్లా సెక్రటరీ షేక్ మహబూబ్ బాషా



**కందుకూరు, కలంకౌంటర్ :** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు మానుగుంట మహిధరరెడ్డి ని మర్యాద పూర్వకంగా ముస్లిం పెద్దలతో కలిసి తనపై నమ్మకంతో యువజన విభాగం జిల్లా సెక్రటరీగా నియమించినందులకు హృదయపూర్వక ధన్యవాదాలు షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ పదవి బాధ్యతగా భావించి పనిచేస్తే వ్యక్తిత్వమును ఇనుమడింప చేస్తుంది అని, కమ్యూనిటీ కొరకు అవసరం అయ్యిన సేవ చేయాలని చెప్పారు. ఈసందర్భంగా పూలబోకే ఇచ్చి దుశాలువను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహబూబ్ బాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైయస్సార్ యువజన విభాగం సెక్రెటరీగా నియమించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, ఎమ్మెల్యే మహిధర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. వైఎస్ఆర్సిపి అభివృద్ధి కొరకు, రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు మరింత బాధ్యతగా, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ముస్లిం పెద్దలు షేక్ మసీర్,జహంగీర్ మలాంగ్, షేక్ ముజీబ్, షేక్ రసూల్, షేక్ మహబూబ్ బాషా, షేక్ జిలానీ, షేక్ షాహుల్, షేక్ జాహిద్, షేక్ అల్తాప్ , షేక్ రబ్బానీ, షేక్ మహమూద్, షేక్ ఆరీఫ్, షేక్ ఖాజా లతో పాటు జె సి యస్ కో ఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, మహిధర్ రెడ్డి అభిమానులు తదితరులు హాజరయ్యారు.

## మాస్కులు శానిటైజర్లు పంపిణీ చేసిన డైరెక్టర్ హరిప్రసాద్ రావు



**పర్చూరు,కలంకౌంటర్ :** పర్చూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో స్థానిక ఎమ్మెల్యే ఏలూరు సాంబ శివరావు సూచన మేరకు కరోనా మరల విజృంభిస్తున్న సందర్భమున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మాస్కులు,సామాజిక దూరం పాటించాలని చెబుతూ రోగులకు హాస్పిటల్ కి 200 శానిటేషన్ బాటిల్స్ ను డైరెక్టర్ మామిడిపక హరి ప్రసాదరావు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తవ్వ నారాయణ, తమ్మన శివశంకరరావు, మాధవి, హాస్పటల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన అంగన్వాడీలు



**కొండపి, కలంకౌంటర్ :** ప్రకాశం జిల్లా కొండేపి ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా తమ న్యాయమైన డిమాండ్ల కనీస వేతనం 26,000 ఇవ్వాలంటూ. కొండపి మండల అంగన్వాడీ టీచర్లు. కొండేపి పొదిలి ఆర్ఎంపీ రోడ్డుపై కూర్చుని నిరసన తెలియజేశారు. టంగుటూరు రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ అవటంతో హుటా హుటిన. సంఘటన స్థలానికి చేరుకొని. కొండపిఎస్ఐ వై నాగరాజు. ప్రజలకు ఇబ్బంది లేకుండా. నిరసన చేసుకోవాలి అని చెప్పటంతో. నిరసన విరమింప చేసి. రోజు నిరాహార దీక్ష చేసే శిబిరంలోకి వెళ్లిపోయి అంగన్వాడీ టీచర్లు. దీక్షాశిబిరంలో నిరసన తెలియజేశారు

# ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా తో కలసి పాల్గొన్న దేవకి





కనిగిరి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ తో కలిసి రాష్ట్ర వైఎస్సార్సీపీ నాయకులు, వాసవి సత్ర సముదాయాల అధ్యక్షులు దేవకి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వీరి చేతులు మీదుగా విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. ఇంతకుముందు పాఠశాలలో జరిగిన గణిత దినోత్సవ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు నాడు నేడు ద్వారా రూపు రేఖలను మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు. మరొక అడుగు ముందుకేసి విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్నారని అన్నారు. దేవకి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. పేద విద్యార్థుల చదువుపై ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం అమ్మవడి, విద్యాదీవెన, వసతి దీవెన, జగనన్న గోరుముద్ద ఇలాంటి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టాడని అన్నారు. టెక్నాలజీ పరంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ట్యాబుల పంపిణీకి శ్రీకారం చుట్టారని అన్నారు. ఇది విద్యావ్యవస్థలో ఓ విప్లవం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గపూర్,రంగనాయకుల రెడ్డి,మురళీకృష్ణ, పులి శాంతి, దేవకి సత్యవతి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

-రవికుమార్,9346935672

## గుండ్లపల్లి సచివాలయన్ని సందర్శించిన పంచాయతీ అధికారి నారాయణరెడ్డి

- సర్వేలో పురోగతి లేకుంటే చర్యలుతప్పవు




**ఒంగోలు,కలంకౌంటర్ :** జిల్లా పంచాయతీ అధికారి, జి వి నారాయణ రెడ్డి మద్దిపాడు మండలం గుండ్లపల్లి సచివాలయం సందర్శించి స్వామిత్వా పురోగతిపై సమీక్ష నిర్వహించి స్వామిత్వ టీం నకు దిశ నిర్దేశం చేశారు. SWPC షెడ్ ను పరశీలించి వర్మీ కంపోస్ట్ తయారీ పై సూచనలు, సలహాలు అందజేశారు. స్వామిత్వ సర్వే పై పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, సర్వేయర్లకు సర్వే లో పురోగతి లేకపోతే చర్యలు తీసుకుంటాను అని ఆదేశాలు జారీ చేశారు..

## దామచర్ల సత్య ను అభినందించిన అచ్చెన్న బృందం

- శభాష్ దామచర్ల అంటూ కితాబు
- తనకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన సత్య..



**కొండపి,కలంకౌంటర్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సభను విజయవంతం చేయడంలో అహర్నిశలు శ్రమించి కార్యక్రమంలో భాగస్వామిగా పాల్గొన్న ప్రకాశం జిల్లా టిడిపి నాయకులు, యువ నేత దామచర్ల సత్యను టిడిపి సీనియర్ నాయకులు పలువురు హృదయ పూర్వకంగా అభినందించారు. యువ గళం పాదయాత్ర కు సంబంధించి ఆది నుంచి చివర వరకు అన్నింటిలోనూ భాగ స్వామ్యులైన తరుణంలో యువగళం - నవశకం అనే నినాదంతో ఈ దశాబ్దపు అద్భుత ఘట్టంగా ఈ కార్యక్రమం పేరు గాంచినది. ఈ కార్యక్రమ నిర్వాహణలో కీలక పాత్ర పోషించి తెలుగుదేశం పార్టీ పెద్దలందరి మన్నలను పొందిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, రాష్ట్ర టిడిపి మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి కిమిడి. కళా వెంకట్రావు, మాజీ మంత్రి, సీనియర్ టిడిపి నాయకులు గంటా. శ్రీనివాస రావు లతో బాటు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు సత్యను ఘనంగా సత్కరించారు. చిన్న వయస్సు లోనే పెద్ద భాద్యతలను స్వీకరించి సదరు కార్యక్రమం విజయవంతం చేసేందుకు అహర్నిశలు శ్రమించిన ధీరోదాత్తునిగా దామచర్ల. సత్యను పలువురు సీనియర్ నాయకులు కొనియాడారు. శభాష్ " సత్యా" అంటూ ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తనకు అన్ని విషయాలలో పూర్తి స్థాయిలో సహకరించడం తో బాటు భుజం తట్టి ముందుకు నడిపించిన టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, యువ నేత, మాజీ మంత్రి లోకేష్ బాబు కు , టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు. అచ్చెన్నాయుడు బృందానికి, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులకు, టిడిపి నాయకులకు, కార్యకర్త లకు సత్య పేరు పేరునా తన హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్యవైశ్య మహాసభ టూరిజం చైర్మన్ గా అనుమాలశెట్టి



**ఒంగోలు, కలంకౌంటర్ :** హైదరాబాద్ చింతలబస్తీలో ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో ఆర్యవైశ్య మహాసభ సమావేశంలో త్రిపురాంతకం ఆర్యవైశ్య వాసవి నిత్య అన్నదానం సత్రం అధ్యక్షులు అనుమాలశెట్టి సుబ్బారావు ని ఆర్యవైశ్య టూరిజం చైర్మన్ గా నియమించారు. నియామక పత్రాన్ని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్, మహాసభ గౌరవ అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా సుబ్బారావు గారికి ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని, ఆర్యవైశ్యులకు మరిన్ని సేవలు అందిస్తానని ఆయన తెలిపారు. సుబ్బారావుకి పలువురు ఆర్యవైశ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఘనంగా నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవం




**కందుకూరు,కలంకౌంటర్ :** టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కందుకూరు నందు జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గణిత శాస్త్రవేత్త శ్రీ రామానుజన్ జన్మదినమైన డిసెంబర్ 22ను జాతీయ గణిత దినోత్సవం గా జరుపుకుంటామని ఈ కార్యక్రమ నిర్వాహకులు గణిత అధ్యాపకులు కారాని శ్రీనివాసులు తెలియజేశారు. రామానుజన్ గణిత శాస్త్రంలో నంబర్ థియరీ, స్ట్రింగ్ థియరీ లను అభివృద్ధి పరచాలని, వాటి ఆధారంగానే నేటి ఆధునిక శాస్త్ర సాంకేతిక పురోగమన ఆధారపడిందని శ్రీనివాసులు తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్ర పద్ధతులను అవగాహన చేసుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు గణిత శాస్త్రంలో నూతన ధోరణులు అను అంశం మీద సెమినార్లో పాల్గొన్నారు. అభిషేక్, అశ్విని, నివాస్, దినేష్ తదితర విద్యార్థులు ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను తెలియజేశారు. కళాశాల గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. పి. రాజగోపాల్, డా.జోనా ఫిలిప్, డా.ఎన్ వి శ్రీహరి ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నం నళిని దేవి చే గుడ్లూరు యువతకు క్రికెట్ కిట్ బహుకరణ..



**కందుకూరు,కలంకౌంటర్ :** గుడ్లూరు మండలం , పూరేటిపల్లి ఎస్సీ కాలనీ యువతకు బీజేపీ కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ ,బీజేపీ స్టేట్ మీడియా పానెలిస్ట్ ఉన్నం నళిని దేవి , రామయ్య ఫౌండేషన్ ట్రస్ట్ నుంచి క్రికెట్ కిట్ ను అందించడం జరిగింది . ఈ సందర్భం గా నళిని దేవి మాట్లాడుతూ మెరుగైన సమాజానికి మానసికం గా శారీరికంగా బలమైన యువత చాల అవసరం ఆటలు వ్యాయామం దీనికి సోపానం కావున ఈ కిట్ ను సద్వినియోగ పరుచుకోవలసినదిగా కోరారు . ఈ కార్యక్రమం లో ఎంకమ్మపేట సర్పంచ్ కృష్ణ , గుడ్లూరు బీజేపీ మండలాధ్యక్షులు సుధాకర్ , ఆంజనేయులు , పొడపాటి నరసింహ పూరేటిపాలెం వైస్సార్సీపీ నాయకులూ పాల్గొన్నారు .

## మినుము పంటను పరిశీలించిన ఏవో రాము



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు మండలంలోని అనంతసాగరం,వెంకటాద్రిపాలెం గ్రామంలో మినుము పంటలను మండల వ్యవసాయాధికారి వి. రాము పరిశీలించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ మండలంలోని ఓగూరు,పలుకూరు, మహదేవపురం, కొండికందుకూరు ,కందుకూరు,అనంతసాగరం మరియు కోవూరు గ్రామాలలో షుమారు 375 హెక్టార్లలో మినుము పంటలను సాగు చేశారని, ఇవి సాఖీయ, పూత, పిందె, కాయ దశలలో వున్నాయని, ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు మరియు వాతావరణం చల్లగా వున్నందు వలన మినుము లో ఆకులు,కొమ్మలు, మరియు కాయలపై తెల్లని శిలీంద్రాలు ఆశించి ,, తర్వాత బూడిద తెగులు ఆశించి రంగు మారి ఎండిపోతాయి,కావున దీని నివారణకు లీటరు నీటికి కార్బన్ డైజిమ్ 1.0 గ్రాము లేదా ప్రోపికొనజోల్ 1.0 గ్రాము లేదా మైక్లోబుటానిల్ 1.0 గ్రాము కలిపి పంట పై పిచికారి చేయాలి అని అన్నారు అలాగే మిరపలో తామర పురుగు నివారణకు అసిఫేట్ 300గ్రాము లేదా అసిటామి ప్రైడ్ 40గ్రాములు ఒక ఎకరానికి 200 లీటర్లు నీరు కలిపి పిచికారి చేయాలి అని తెలిజేసారు, పై కార్యక్రమంలో అనంతసాగరం గ్రామ వ్యవసాయ సహాయకులు బి. అభిశక్తి , వెంకటాద్రిపాలెం గ్రామ వ్యవసాయ సహాయకులు కే . నాగరాజు,రైతులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ అంకమ్మ తల్లికి అభిషేకం పల్లకి సేవ



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు గ్రామ దేవత ఆదిపరాశక్తి శ్రీశ్రీశ్రీ అంకమ్మ తల్లి అమ్మవారికి ప్రతి శుక్రవారం నిర్వహించే అభిషేకం, పల్లకి సేవ వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు వాసు స్వామి, శేషు స్వాములు అమ్మవారికి శాస్త్రోక్తం గా అభిషేకం నిర్వహించారు. అమ్మవారిని కన్నుల పండగ అలంకరించారు. చేబ్రోలు సురేంద్ర ధర్మపత్ని కవిత ఉభయ దాతలుగా వ్యవహరించారు. సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ మంగళ వాయిద్యాలతో, చిన్నారుల కోలాటాలతో వైభవంగా జరిగింది. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేర్ని నాని జన్మదినోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మేయర్







**మచిలీపట్నం,కలంకౌంటర్ :** ఎం ఎల్ ఏ పేర్ని నాని జన్మదినోత్సవ సందర్భంగా కలం కౌంటర్ దినపత్రిక ప్రత్యేక సంచిక ఆవిష్కరించిన మచిలీపట్నం మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మా డపాటి విజయలక్ష్మి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పల్లపోతు సుబ్రహ్మ ణ్యేశ్వర రావు,వైసీపీ నగర కన్వీనర్ షేక్ సలార్ దాదా, కార్పొరేటర్ మేకల సుబ్బన్న,కో ఆప్షన్ సభ్యులు తుమ్మలపల్లి జగన్నాధం, వైసీపీ నాయకులు కొలుసు హరిబాబు,వైసీపీ యూత్ విభాగం రాష్ట్ర కార్యదర్శి వేముల కృష్ణ, వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వెచ్చా గుప్తా, ఎస్ ఎన్ గుప్తా,సన్నిధి సాయి, యండూరి సురేష్, మాటూరి పూర్ణ, జల్లూరి గోపీ,షేక్ మహమ్మద్ సాహెబ్,శీలం బాబ్జి, తదితరులు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.

# ముందస్తు చర్యల పై దృష్టిపెట్టాలి

- 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధం
- శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం
- కోవిడ్ అప్రమత్త చర్యలపై సమీక్ష
- సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక ఆదేశాలు



**గుంటూరు,కలంకౌంటర్ :** కోవిడ్ కొత్త వేరియంట్ జేఎన్-1 విస్తరిస్తుందన్న సమా చారం నేపథ్యంలో తాడేపల్లిలోని క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ముందస్తు చర్యలపై దృష్టి పెట్టాలని సీఎం ఆదేశించారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదన్న అధికారులు ఆస్పత్రిలో చేరే పరిస్థితులు లేకుండానే రికవరీ అవుతున్నారని వెల్లడించారు. డెల్టా వేరియంట్ తరహా లక్షణాలు లేవని తేల్చిన అధికారులు.. అయితే జేఎన్%--%1కు వేగంగా విస్తరించే లక్షణం ఉందని వివరించారు. లక్షణాలు ఉన్నవారికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో పరీక్షలు చేస్తున్నామని అధికారులు వెల్లడించారు. పాజిటివ్ వచ్చిన శాంపిళ్లను విజయవాడ జీనోమ్ ల్యాబ్‌లో పరిశీలిస్తున్నాం. కొత్త వేరియంట్లను గుర్తించడానికి ఈ పరీక్షలు దోహదం చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ర్యాపిడ్ టెస్టింగ్ కిట్స్ పెడుతున్నాం. అలాగే ఆస్పత్రుల్లో పర్సనల్ కేర్ కిట్లు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన మందులు కూడా అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ పరంగా ముందస్తు చర్యల్లో భాగంగా ఆక్సిజన్ ఇన్‌ఫ్రాను సిద్ధంచేస్తున్నాం. పీఎస్ఏ ప్లాంట్లు నడిపి సత్వర వినియోగానికి అందుబాటులోకి తీసుకొస్తున్నాం. అలాగే ఆక్సిజన్ కాన్సట్రేటర్లు, డి%--%టైప్ సిలిండర్లు కూడా సిద్ధంచేశాం. 56,741 ఆక్సిజన్ బెడ్లు కూడా సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ వేరియంట్ వల్ల ఆందోళన అనవసరమని వైద్యులు చెప్తున్నారు. ముందస్తు చర్యల పట్ల దృష్టిపెట్టాలి. అత్యంత బలంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థను, విలేజ్ క్లినిక్ వ్యవస్థను ముందస్తు చర్యలకోసం అలర్ట్ చేయాలి. కొత్తవేరియంట్ లక్షణాలు, తీసుకోవాల్సిన చర్యలపై విలేజ్ క్లినిక్స్ స్టాఫ్‌కు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా బోధన చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.

# వాసవి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి సతీమణి



**ఖమ్మం,కలంకౌంటర్ :** ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వేణు గోపాల్. (సూరి) ఆహ్వానం మేరకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని దర్శిం చుకుని ఆశీస్సులు పొందిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క సతీ మణి మల్లు నందిని. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కొదుమూరి మధు సూదన్, పబ్బతి ప్రదీప్,చారుగుళ్ల నరసిహమూర్తి, కొంకిమళ్ల మృత్యుంజయగుప్తా,కిరణ్. దేవత అనిల్, వంగ వీటి నవీన్,విన్నమూరి వెంకట సుబ్బారావు,లక్ష్మీ నరసింహారావు, జగదీష్,అనుమోలు రమేష్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.



38 డివిజన్ సచివాలయం లో శాసన సభ్యులు పేర్ని నాని జన్మదిన వేడుకలు జరిపారు.
-మచిలీపట్నం,కలంకౌంటర్ :

Machilipatnam
vani sweets
వాణి స్వీట్స్
మచిలీపట్నం
నోరూరించే స్వీట్స్... వినాయక చవితి... దసరా...
దీపావళి... సంక్రాంతి... క్రిస్మస్... ఇలా అన్ని పండుగలకు
స్పెషల్ స్వీట్స్... ఫ్రెష్‌గా లభించును
నాణ్యత... నమ్మకంలో... నెంబర్ 1

బందరు లడ్డు... హల్వా...
ఎన్నెన్నో రకాల స్వీట్స్‌కు ఫేమస్

ఫోర్ట్‌రోడ్ | బలరామునిపేట, మచిలీపట్నం.

Printed,Published and owned by Chitta Vasavidevi Printed at Rama Offset Printers, 7th ward, Ponnuru, Guntur District-522 124 Andhra Pradesh and Published at 7th ward, Ayyappa Nagar, Ponnuru-522 124, Guntur District. Andhra Pradesh. Editor : Chitta Vasavidevi. RNI No.APTEL/2016/69464, Phone No.9346935672, kalamcounter@gmail.com